మిస్ ఈకో ఇంటర్నేషనల్ ఇండియా 2025 విజేతగా షేక్.రీమా

విశాలాంధ్ర - సుండుపల్లె : ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలో మారుమూల ప్రాంతమైన సుండుపల్లె ప్రాంతం సాధారణ కుటుంబంలో పుట్టిపెరిగి మండల అభ్యర్థిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లి మట్టిలో మనో హరం లాగా పంచలంచెలుగా ఎదుగుతూ ప్రపంచ వేదికపై అసాధారణ ప్రతిభ చూపడానికి షేక్ రీమా. జైపూర్ లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేలో మిస్ ఈకో ఇంటర్నేషనల్ ఇండియా 2005 విజేతగా నిలిచి అద్భుత ప్రదర్శనతో కిరీటం అందుకొని 2026వ సంవత్సరంలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతినిధిగా వ్యవహరించనున్నారు. సుండుపల్లి మండలానికి చెందిన షేక్ జాహుద్ భాష, షేక్ షాహినా దంపతుల రెండో సంతానమే షేక్ రిమా.ఆమె అన్న షేక్ మసుద్ భాషల కుటుంబ ప్రోత్సాహంతో రీమా ఇంతటి స్థాయికి చేరడానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు.తల్లి తండ్రులకు ప్రేమతో పాటు అన్న ప్రోత్సాహంతో ఆ విజయానికి ఆశ్రయంగా మారాయి.రీమా మోడలింగ్‌లో ఆసక్తి, తోపాటు క్రీడల్లో, నృత్యంలో నైపుణ్యం అన్ని రంగాలలో రీమా చూపుతున్న బహుముఖ ప్రతిభ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది.పత్రికా ముఖంగా షేక్ రీమా మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో భారతీయ ప్రతిభను ప్రపంచ వేదికపై చూపించినందుకు దృఢ సంకల్పంతో ఉన్నాననీ,నేను జన్మించిన ఊరైన సుండుపల్లి,నా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్,నా దేశం గర్వపడేలా 2026లో పేరును ప్రపంచ వేదికపై విజేతగా నిలుస్తానన్నారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 12, డిసెంబర్ -2025 8 పేజీలు

మైనర్లు వాహనాలు నడిపితే లైసెన్స్ రద్దు- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమాని లైసెన్సు రద్దు చేసేలా చర్యలు చేపట్టాలని, అనుమతి లేకుండా ద్విచక్ర వాహనాలలో మార్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, రహదారులపై ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలని, జాతీయ, రాష్ట్ర రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రహదారులపై భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ రహదారులపై భద్రత మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సంవత్సరం రహదారులపై ప్రమాదాల వివరాలు, హిట్ అండ్ రన్ కేసులు, రహదారులపై భద్రత అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్లపై (ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలు) తీసుకున్న చర్యలు, తదితర అంశాలను వివరించారు. రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం 6 నుంచి 9 గంటల లోపు లేదా ఉదయం 6 గంటల లోపు జరుగుతున్నాయని, 80 శాతంపైగా ప్రమాదాలు జాతీయ రహదారులపైనే జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పెట్రోలింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని, లారీ డ్రైవర్లు విశ్రాంతి తీసుకునేలా వీర్పాటు చేయాలని రహదారి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, ఆర్అండ్ బి అధికారి సహదేవరెడ్డి, ఆర్డీవో ప్రసాద్ మునిసిపల్ కమిషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో యథావిధిగా విమానయాన సేవలు

కడప ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పోద్దార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో ఎప్పటిలాగే యథావిధిగా విమానయాన సేవలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించనున్నామని.. కడప ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పోద్దార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కడప విమానాశ్రయంలో ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పోద్దార్. ఇటీవల ఇండిగో విమాన సేవల సంక్షోభం అనంతరం భవిష్యత్తులో కడప విమానాశ్రయం అందించే మెరుగైన సేవలను ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. 2025 డిసెంబర్ మొదటి వారంలో జరిగిన ఇండిగో సంక్షోభం తరువాత, ప్రస్తుతం కడప విమానాశ్రయం సాధారణంగా పనిచేస్తోంది. అన్ని విమానాలు నిర్ణీత సమయానికి నడుస్తున్నాయి. సగటున ప్రతిరోజూ 200 మంది ప్రయాణికులు కడప విమానాశ్రయానికి రాకపోకలు సాగిస్తున్నారు. విమాన రాకపోకలలో 2 గంటలకు పైగా ఆలస్యం జరిగింది. అయితే, డిసెంబర్ 5వ తేదీ మినహా కడప విమానాశ్రయంలో ఎటువంటి విమాన రద్దు జరగలేదు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఇండిగో సంస్థ ముందుగానే సమాచారం అందించింది. . ప్రస్తుతం ఇండిగో హైదరాబాద్ ప్రతిరోజూ మరియు చెన్నై/ విజయవాడకు రోజు మార్చి రోజు విమానాలను నడుపుతోంది. హైదరాబాద్ నుండి విమానం ప్రతిరోజూ మధ్యాహ్నం 12:40 గంటలకు వచ్చి, అక్కడి నుండి చెన్నై /విజయవాడకు (రోజు మార్చి రోజు) వెళ్తుంది. హైదరాబాద్ కు వెళ్లే విమానం సాయంత్రం 3:30 గంటలకు ఉంటుంది. హైదరాబాద్ మరియు చెన్నై విమానాలు ప్రయాణికులకు గల్ఫ్ దేశాలకు మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లే కనెక్టింగ్ విమానాలను అందుకోవడానికి సహాయపడతాయి. ప్రయాణికుల సౌకర్యార్థం స్నాక్స్ బార్ మరియు కార్ రెంటల్ సర్వీసెస్ వంటి కొత్త సదుపాయాలు విమానాశ్రయంలో ప్రవేశపెట్టబడ్డాయి అన్నారు. త్వరలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభం కానుంది. ప్రయాణికుల సహాయార్థం 'మే ఐ హెల్ప్ యు' డెస్క్ కూడా త్వరలో ప్రారంభం కానుంది. హైదరాబాద్ నుండి కడపకు మరో రోజువారీ విమానం మరియు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరులకు రోజువారీ విమానాలు నడవడం వంటి కొత్త మార్గాలను జోడించాలని ఇండిగో మరియు ఇతర విమానయాన సంస్థలను కోరింది. కడప విమానాశ్రయంలో 2023 నుండి నైట్ ల్యాండింగ్ (రాత్రి వేళ విమానాలు దిగే) సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తోపాటు ఆపరేషన్స్ మేనేజర్ దామోదర్ రెడ్డి, ఎస్సీ ఏఎఫ్ కె.ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నివేదికలు సిద్ధం చేయండి

జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో అన్ని శాఖలకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, ఎన్టీఆర్ భరోసా, దీపం గ్యాస్, రేషన్ సరఫరా, వరి ధాన్యం కొనుగోలు, ప్రజా రవాణా సేవలు, రిజిస్ట్రేషన్ సర్వీసులు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబంధిత అధికారులతో జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు.. ప్రధానంగా పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, గ్యాస్ సరఫరాలో డెలివరీ బాయ్స్ కమీషన్లను అరికట్టే చర్యలు, ర్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికులకు సంతృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై వివరించారు.

స్వగృహా ప్రాప్తిరస్తు !

సంక్రాంతి కానుకగా పేదల చేతికి 1584 టిడ్కో గృహాలు..
8 ఏళ్ల నిరీక్షణకు తెర..
ఎమ్మెల్యే ఆది చొరవతో మౌలిక వసతుల కల్పన..

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : కలల సౌధం కోసం.. 8 ఏళ్లకు పైగా వేచి చూస్తున్న పేదల నిరీక్షణ ఫలించనుంది. 2017-19 మధ్యనే తెదేపా ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణాలకు శ్రీకారం జరిగింది. అనంతరం వైకాపా ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐదేళ్లపాటు కాలక్షేపం చేసి పేదలను అద్దె ఇళ్లలోనే మగ్గేలా చేసింది. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలతో పాటు కీలకమైన మౌలిక సదుపాయాలను కల్పించే చర్యలు చేపట్టింది. 2017-19 మధ్యలో తెదేపా ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే సి.ఆది నారాయణ రెడ్డి మంత్రి హోదాలో భూసేకరణ చేసి టిడ్కో గృహాలు అపార్ట్మెంట్ల తరహాలో నిర్మించేందుకు పునాదులు తీశారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయినప్పటికీ వైకాపా ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టలేదు. ఇళ్ల విషయంలో అధికార వైకాపా నేతలు ఎన్నికలు సమీపిస్తున్నాయని (2024) అప్పటికప్పుడు లబ్ధిదారులకు అప్పగించినట్లు హడావుడి చేశారు. అక్కడ కనీస వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు అక్కడికి వెళ్లి నివాసం ఉండలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన విదప స్థానిక

2 లో

వీఆర్ఏలు 16న సిసిఎల్ఏ ఆఫీస్ ఎదుట మహాధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న మంగళగిరిలో జరిగే సిసిఎల్ఏ ఆఫీస్ ఎదురు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య జిల్లా జేఏసీ నాయకులు వెంకటసుబ్బయ్య పుల్లయ్యలు కోరారు. గురువారం వీరపునాయినిపల్లె మండల తహసిల్దార్కు వీఆర్ఏలు ధర్నాకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా తాము అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు భోగాది, ముస్తఫా, కేశవ, అమీన, అరుణ కుమారి, లక్ష్మి, శంకర్ గోపాల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కడప కార్పొరేషన్ నూతన మేయర్‌గా పాకా సురేష్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్గా 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ ఎన్నికయ్యారు. గురువారం కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి, జేసీ అతిథి సింగ్ అధ్యక్షతన మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ముందుగా ఎన్నికల నియమా వాళ్ళని అనుసరించి కోరంను ఆమె పరిశీలించారు. కార్పొరేటర్ల సంఖ్య కోరమ్‌కు సరిపోవడంతో ఎన్నికలను ఆమె ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల అధికారి అతిథి సింగ్ మాట్లాడుతూ వైసిపి మేయర్ అభ్యర్థిగా పాకా సురేష్‌ను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి బి ఫారం అందజేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో వైసిపి తరపున మేయర్ అభ్యర్థిగా పాక సురేష్‌ను ప్రకటించారు. ఇంకెవరైనా పోటీలో ఉన్నట్లయితే వారు కూడా తమకు సంబంధించిన బీఫామ్ ఇవ్వాలని సూచించారు. నిర్ణీత సమయంలో ఎవరు ఇవ్వనందున పాక సురేష్‌ను మేయర్ గా ఏకగ్రీవం చేస్తూ జెసి అతిథి సింగ్ ప్రకటించారు.మేయర్ ఎన్నికల్లో ఆ పదవిని ఆశించిన 10వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున గైర్హాజరయ్యారు. ఎన్నిక అనంతరం పాకా సురేష్ ప్రమాణస్వీకారం చేశారు. కమిషనర్ మనోజ్ రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు.అనంతరం హాజరైన కార్పొరేటర్లు పాకా సురేష్‌ను

2 లో

స్వగృహ ప్రాప్తిరస్తు !

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణ రెడ్డి చొరవతో ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. ఫలితంగా ఇక్కడ గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన రూ 30 లక్షలు, మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.40 లక్షలతో గ్రావెల్ రహదారుల ఏర్పాటుతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. అలాగే అమృత్ పథకం కింద రూ. 2.4 కోట్ల తో ఈ ఎల్ ఎస్ ఆర్, పైప్ లైన్ పనులు చెప్పటనున్నారు. 2026 జనవరి మాసంలో సంక్రాంతి కానుకగా (పండుగ రోజు) కూటమి ప్రభుత్వం 1584 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అప్పగించనుంది. ఇదే కాలనీలో 890 ఎన్టీఆర్ పథకం గృహాలు నిర్మితం అవుతున్నాయి. కాగా కాలనీలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను ఎన్డీఏ కూటమి మండల ఇన్చార్జి తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేష పని, ఇంజనీర్లు, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

మేయర్‌గా పాకా సురేష్ ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి

అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మేయర్ మాట్లాడుతూ అందరి సహకారంతో కడప అభివృద్ధికి కృషి. చేస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం మేయర్ ఛాంబర్ లో వైసీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, ఎమ్మెల్సీ ఎమ్. వి. రామచంద్రారెడ్డి కలిసి పాకా సురేష్ ను మేయర్ స్థానంలో కూర్చుండబెట్టారు. అనంతరం పాక సురేష్ విలేకరులతో మాట్లాడుతూ కడప ప్రజల ఆకాంక్ష మేరకు పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు

కడప నగరం వైసిపికి కంచుకోట..మాజీ మేయర్ సురేష్ బాబు.

కడప నగరం వైసీపీకి కంచుకోట అని మాజీ మేయర్ సురేష్ బాబు తెలిపారు మేయర్ ఎన్నికల అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కార్పొరేటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా అధిష్ఠానం జారీ చేసిన విప్ కట్టుబడి ఏకగ్రీవంగా పాక సురేష్‌ను మేరుగా ఎన్నుకున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కూడా వైసిపి అఖండ విజయం సాధిస్తాదని ధీమా వ్యక్తం చేశారు.

ఆవులను రోడ్లపైకి వదిలితే చర్యలు.. ఎస్సై మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర -నందలూరు : ఆవుల యజమానులు ఆవులను ఇష్టానుసారంగా రోడ్లపై వదిలితే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై మల్లికార్జునరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం ఎస్సై మాట్లాడుతూ ఆవుల వల్ల వాహనదారులు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇందు వల్ల ప్రజలతోపాటు ఆవులు ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. బుధవారం రాత్రి బస్టాండ్ కూడల్లో ఒక ఆవు లారీ కిందపడి తీవ్రంగా గాయపడిందని అని తెలిపారు. కావున యజమానులు ఆవులను తమ ఇళ్లకు తీసుకువెళ్లకపోతే ఈనెల 15వ తేదీన మొత్తం ఆవులను గోశాలకు తరలిస్తామని తెలియజేశారు.

వైఎస్ఆర్సిపి గ్రామపంచాయతీ అధ్యక్షులుగా యల్లటూరి శివారెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలోనే సోమిరెడ్డి పల్లె పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా యల్లటూరు శివారెడ్డి కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీచైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి వారి ఆదేశాలతో కమిటీని నియమించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి ధనవంతు కృషి చేస్తానని రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేస్తామని ఈ పదవి కల్పించిన కడప పార్లమెంట్ సభ్యులు, వైయస్ అవినాష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, రవీంద్రనాథ్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ

విశాలాంధ్ర-రామాపురం : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం వెబ్ ల్యాండ్ రికార్డులను అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని రెవెన్యూ డివిజన్ కు సంబంధించి వెబ్ ల్యాండ్ కరెక్షన్ ఫైల్స్ ను వెరిఫికేషన్ చేయుటకు ఆయా మండలాల తాసిల్దారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నుండి.10. మండలాల తాసిల్దారులు హాజరు కావడం జరిగినది వారి మండలంకు సంబంధించిన వెబ్ ల్యాండ్.0. ఖాతా కు సంబంధించిన ఫైలను తీసుకుని మండల తాసిల్దారులు రామపురానికి రావడం జరిగింది. ప్రజా సమస్యలు. మిగులు భూములు 0.ఖాతా.9999. ఖాతా. మరియు. డి.కె.టీ. భూములు చనిపోయిన వారు ఉంటే వారి వారసత్వమునకు పట్టాలు మార్చడం గూర్చి తక్షణమే ప్రజా సమస్యలు తీర్చాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేజర్ రామాంజనేయులు .రామాపురం తాసిల్దార్ వెంకటేశులు. మండల రెవిన్ ఇన్స్పెక్టర్ సమర్ధ్ ఖాన్ అన్ని మండలాల తాసిల్దారులు పాల్గొన్నారు.

ఎక్కడపడితే అక్కడ పందులు మృతి

కంపును భరించలేక పోతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల కేంద్ర పరిధిలోని ఎక్కడపడితే అక్కడ పందులు రోగాల బారిన పడి మృతి చెందడం తో,ఆ కంపును భరించలేక స్థానికులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంట్లో ఉండేందుకు,అన్నం తినేందుకు కూడా వీలు లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.పందుల యాజమాన్యాలు వచ్చామా చూసామా ఆ పందులను పక్కనే పడేయడం అయి కుక్కి దుర్వాసనతో మాత్రం నిమ్మకు నిరీతినట్లు ఉండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే పందుల యాజమాన్యం లువందులను తెచ్చి గ్రామంలో వదలడం జరుగుతుంది.ఈ పందులను పందుల యజమానులు నియంత్రించుకోకుండా గ్రామం పైన వదలడంతో అవి ఎక్కడపడితే అక్కడ తిరుగుతూ వాటి ఆకలిని తీర్చుకొనుటకు గ్రామంలో తిరుగుతూ ఇళ్లల్లోకి రావడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. వాటిని తోలు ఎందుకు వెళ్లినా కూడా అవి మనుషులపైకి మారుకుంటున్నా యని,గతంలో మనుష లను కూడా కరిచిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు.అదే కాకుండా ఈ పందుల కారణంగా ఎన్నో వేలు,లక్షల రూపాయలు పెట్టి వాహనాలు కొనుగోలు చేసి స్వామి వారి పూజా కార్యక్రమాలు చేపించుకోవాలని వస్తే,పూజ అనంతరం వాహనదారులు గుడిలోకి పోయి వచ్చే సరికి వాహనానికి వేసిన పూలదండ లను తినేయడం జరుగుతుంది.ఎంతో భక్తిశ్రద్ధలతో వచ్చిన వాహన యజమానులు ఈ సంఘటనను చూసి చివరికి నిరు త్సాహంగా వెళ్ళవలసి వస్తుంది.ఈ పందుల పోరు అధికమై వీధుల్లో గ్రామస్తులు వాటి బాధను భరించలేక పోతున్నామ్ మొర్రో అని ఎన్ని సార్లు

అధికారుల దృష్టికి,సోషల్ మీడియాలో,పత్రికలల్లో వచ్చినప్పటికీ ఏ అధికారి గాని పట్టించుకోవట%శీ% లేదని వారు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల యజమానులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి,ఎక్కడపడితే అక్కడ చనిపోతున్న పందులను తీసుకువెళ్లి కాల్చివేపియాలని, అలా చేయకపోతే గ్రామంలో ఈ చనిపోయిన పందుల ద్వారా రోగాలు బారిన పడే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

వైసీపీ మండల యువజన నాయకుడుగా పసుపులేటి వెంకటేష్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడుగా పసుపులేటి వెంకటేష్ యువజన నాయకునిగా నన్ను ఎన్నిక చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్,మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ..రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ కోసం తన శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటి: స్క్రబ్ టైఫస్ డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఎన్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నవీన్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగు స్క్రబ్ టైఫస్ జ్వరాల గోడపత్రికలను ఆవిష్కరిస్తూ ప్రతి ఆరోగ్య కార్యకర్త ప్రతి ఆశా కార్యకర్త ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోహెల్త్ సూపర్వైజర్ నూర్జహాన్, హెల్త్ అసిస్టెంట్ బి.రవిశంకర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: కురబలకోట మండలంలో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మదనపల్లి డిఎస్పి ఆఫీసులో గురువారం సాయంత్రం అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, ముదివేడు ఎస్ఐ మధురామ చంద్రుడు మీడియాకు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, అంగళ్లు కేంద్రంగా గంజాయి విక్రయిస్తుండగా వెల్లి సర్కారు తోపు వద్ద ఏడుగురిని పట్టుకుని వారి వద్ద 6కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టు బడ్డవారిపై ఎన్ డిపిఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామన్నారు. అరెస్ట్ అయిన వారి వద్ద ఏడు మొబైల్ ఫోన్లు, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. కాగా ఈ కేసు లో ఇంకా ఇద్దరు తప్పించు కున్నారని తెలిపారు. అరెస్టయిన వారిలో కరమల ఆవేష్ అలియాస్ పండు (22), కూరగాయల సురేష్ బాబు అలియాస్ సూరి(30), చల్లా తేజ్ కుమార్ (20), కోటకొండ చిట్టి సాయి(22), సాకే చంద్రశేఖర్ అలియాస్ ఆటో చంద్ర(55), భూమి శెట్టి భార్గవ్ కుమార్ (30), కూని వెంకటరమణ(60) లు ఉన్నారు..

వైభవంగా ప్రారంభమైన ఈశ్వరి దేవి ఆరాధన గురుపూజ మహోత్సవాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి మనవరాలైన శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి ఆలయం 11, తేదీ నుండి 16 వరకు అంగరంగ వైభవంగా జగన్మాత ఈశ్వరి దేవి ఆరాధన గురుపూజ మహోత్సవాలను ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో అమ్మవారి ఆరాధన మహోత్సవాలను వైభవంగా నిర్వహించినట్లుగా వారు తెలిపారు భక్తులకు ప్రత్యేకంగా చలో పందిళ్లు వసతులను ఏర్పాట్లు 11వ తేదీన గురువారం మార్గ శివ బహుళ సప్తమి ఉదయం సుప్రభాత సేవలు పంచామృత అభిషేకం కుంకుమార్చన మధ్యాహ్నం నైవేద్యము నీరాజనం నీరాజనం తీర్థ ప్రసాదాలు రాత్రికి సూక్త పారాయణ అభిషేకం కుంకుమార్చన కలశోత్సవము,కలశోస్థాన నైవేద్య నీరాజనం తీర్థ ప్రసాద వినియోగం 12వ తేదీన సుప్రభాత సేవలు పంచామృత అభిషేకం సహస నా కుంకుమార్చన సంగీత విభావరి అన్న ఆచార్యులు ప్రాజెక్టు కళాకారుల తిరుమల తిరుపతి దేవస్థానం రాత్రికి హంస వాహన ఉత్సవం 13వ తేదీన శనివారం ఉదయం తెల్లవారుజామునుండే మార్గశిర బావుల నవమి శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి సజీవ సమాధి నిష్ఠ వహించిన పవిత్ర సుదినము సహస్రనామ కుంకుమార్చన శాంతి హోమం దీక్ష అలంకరణ ఉత్సవం తులాభారం రాత్రికి సహస్రనామ దీపార్చన సేవలు ఉయ్యాల సేవలు సమర్పకులు సింహ వాహన గ్రామోత్సవం 14వ తేదీన ఆదివారం మార్గ శిర బాహుళదశమి గుడి ఉత్సవం మధ్యాహ్నం నైవేద్య నీరాజనం తీర్థప్రసాదోనియోగం సాయంత్రం సూక్త పారాయణ అభిషేకం కుంకుమార్చన రాత్రికి కోలాటాలు కార్యక్రమాలను 15వ తేదీన సోమవారం మార్గశిర బహుళ ఏకాదశి పూర్వ పు మఠాధిపతులు వీర బ్రహ్మయ్య ఆచార్య స్వాముల వారి ఆరాధన మహోత్సవం మహా ప్రసాద వినియోగం దివ్య మంగళ హారతులు తీర్థప్రసాదాలు వినియోగం ఏర్పాట్లను చేసినట్లు భక్తుల విద్యుత్ అలంకరణ దీపాలతో వివిధ రకాల అలంకరణలు ప్రత్యేకంగా ఏర్పాట్లను చేశారు.

సబ్ ఇన్స్పెక్టర్ హుస్సేన్‌కు సన్మానం

విశాలాంధ్ర - సుండుపల్లె: సబ్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ ను సన్మానించిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు కళ్లే, రెడ్డప్ప సింగిల్ విండో చైర్మన్ బెల్లాల రమణయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ శివరాం నాయుడు, సుండుపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దప్పేపల్లి చంద్రమౌళి, మండల క్లస్టర్ 9 కన్వీనర్ యల్.వి రమణ,లు మండల ఎస్ఐ హుసేన్ ఘనంగా సన్మానించారు.

మహమ్మద్ షాహిద్‌కు ఏ.పి యూత్ ఐకాన్ అవార్డు

విశాలాంధ్ర-రైల్వే కోడూరు: వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్. అన్సారీ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ చేతుల మీదుగా డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఔరంగాబాద్ మహారాష్ట్ర లో వాసి షేక్ మహమ్మద్ షాహిద్ చేసిన కార్యక్రమాలకు ఫలితంగా ఆంధ్రప్రదేశ్ యూత్ ఐకాన్ అవార్డ్, ప్రశంసా పత్రం మరియు కాంస్య పతకం అందుకున్నారు.

పేదలకు వరం అన్న 'క్యాంటీన్'

విశాలాంధ్ర -మైలవరం: పేదలకు, చిరు ఉద్యోగులకు అన్న క్యాంటీన్ వరం లాంటిదని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న అన్న క్యాంటిన్ పరిశుభ్రత, నాణ్యమైన భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్లు దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని ప్రజా సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం నిరుపేదలకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను తొలగించడం నిరంకుశానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధికి మారుపేరు దేవగుడి కుటుంబమని అభివృద్ధి చేస్తున్న వారిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటూ మరోవైపు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పై విమర్శలు చేశారు. అనంతరం అందరితో పాటు డబ్బు చెల్లించి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, బిర్రు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

21న న్యూఢిల్లీలో సుదర్శన్ శర్మకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: అనేక రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రత్యేక గుర్తింపుగా సోక్రటీస్ సోషియల్ రీసెర్చ్ యూనివర్సిటీ (ఐఎస్ఓ) శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త ధర్మకర్త బండాత్మకూరు సుధర్శన్ శర్మకు గౌరవ డాక్టరేట్ ఇచ్చేందుకు యూనివర్సిటీ నుంచి పిలుపు వచ్చిందని గురువారం శర్మ పాత్రికేయులకు తెలిపారు. ఈ నెల 21 ఆదివారం రోజున న్యూఢిల్లీ లో అందుకోనున్నారు.

సైబర్ నేరాల నిర్మూలనే పోలీసుల లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సమాజంలో సైబర్ నేరాల నిర్మూలనే లక్ష్యం గా పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని శక్తి టీం కో ఆర్డినేటర్ మహమ్మద్ జమాలుల్లాఖాన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రాజంపేట ఎస్డీపీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఆధ్వర్యంలో కోడూరు అర్బన్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో గురువారం కోడూరు టౌన్ పాత బస్టాండ్ గంగమ్మ గుడి సమీపంలో ఉన్న వశిష్ట డిగ్రీ కళాశాలలో జరిగిన శక్తి యాప్ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర రహిత సమాజం కోసం ప్రజలను, విద్యార్థులను చైతన్య పరచడంకోసం శక్తియాప్ కీలకంగా పనిచేస్తుందన్నారు. మహిళలపై, బాలికలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోక్సో చట్టం గురించి వివరించారు. మైనర్ లు డ్రైవింగ్ చేయరాదన్నారు. అలా డ్రైవింగ్ చేస్తే మైనర్లపైన, తల్లిదండ్రులపైన కేసులు నమోదు చేస్తామన్నారు. ముఖ్యమైన వివిధ అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం తీసువచ్చారు. ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపాల్ రేవతి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కడపకు సహకరించండి

ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని 47 వ డివిజన్ శాస్త్రి నగర్ పరిధిలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రతిష్టాత్మక 'మన కడప -స్వచ్ఛ కడప' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంతంలోని శుభ్రత పనులు, డ్రైనేజ్, చెత్త నిర్వహణ, పౌరసౌకర్యాలపై అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికంగా పరిశుభ్రత పనులు మరింత సమర్థవంతంగా కొనసాగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. స్వచ్ఛ కడపకు అందరూ సహకరించాలని

కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి రెడ్డి హుస్సేన్, బూత్ ఇంచార్జి చిన్న హుస్సేన్, మహమ్మద్ హుస్సేన్, వెంకట రామిరెడ్డి, హరి, జీవన్, పాల్, ఆదిలక్ష్మి, సుభాహన్, ఇబ్రహీం, హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూ ముస్లిం సహోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాలతో ముస్లిం సహోదరులు మరియు అయ్యప్ప స్వాములను ఎస్పీ కార్యాలయంలో ఐక్యత సమావే శాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 5న జరిగిన అయ్యప్ప స్వాముల ర్యాలీలో హిందూ ముస్లిం సహోదరులు ఎంతో సోదర భావంతో ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని హిందూ ముస్లింలు ఒక్కటే ఎవరి మనోభావాలు దెబ్బతీయకూడదు అందరూ కలిసిమెలిసి ఉండాలని రాయచోటి హిందూ ముస్లిం సోదరులు ఐక్యతతో అయ్యప్ప స్వాముల ర్యాలీలో స్వాములకు ముస్లిం సహోదరులు జ్యూస్ ప్యాకెట్లు అరటి పండ్లు ఇచ్చి ఐకమత్యాన్ని చాటినందుకు రాయచోటి నియోజకవర్గంలో ఉన్న హిందూ ముస్లిం సహోదరులకు ప్రత్యేకంగా అందరికీ జిల్లా ఎస్పీ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేశారు ఎప్పుడు అందరూ కలిసిమెలిసి ఉండాలని దీనివల్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీకి అయ్యప్ప స్వాములు మరియు ముస్లిం మత పెద్దలు అందరూ ఘనంగా సత్కరించడం జరిగింది. ఎస్పీ ఇరుపక్షల స్వాములకు మత పెద్దలకు ఇరువురికి సత్కరించడం జరిగింది. అయ్యప్ప స్వాములు ముస్లిం మత పెద్దలు జిల్లా ఎస్పీ ధీరజ్ కి మరియు రాయచోటి అర్బన్ సిఐ చలపతికి ఎస్సై జహీర్‌కి పోలీస్ సిబ్బందికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి డివల్లి రాంప్రసాద్ రెడ్డికి కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చన స్కూల్ కరస్పాండెంట్ మదన్మోహన్ రెడ్డి ప్రతిభా స్కూల్ అధినేత గంగిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి అయ్యప్ప స్వాముల చారిటబుల్ అధ్యక్షులు నాగిరెడ్డి మరియు గురుస్వామి అయ్యప్ప స్వాములు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులను పరామర్శించిన డీసీసీ బ్యాంక్ చైర్మన్

విశాలాంధ్ర-అట్లూరు: బీకోడూరు మండలం మునెల్లి పంచాయతీ రాజుపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి సోదరుడు వెంకట రమణ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం కడప నగరం శ్రీకర ప్రైవేట్ వైద్యశాల లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లతో మాట్లాడి త్వరగా కోలుకోవాలన్నారు. అలాగే బద్వేల్ మున్సిపాలిటీ 19 వ వార్డు కు చెందిన ఆదూరి సాంబశివరెడ్డి తల్లి చిన్నక్క నిన్న ఉదయం ఇంట్లో జారిపడి కాలు విరిగి ప్రస్తుతం కడపలో మోహన్ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్ల ను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సూర్య నారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల టిడిపినాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి, మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, ఉప్పుత్తి శంకర్ రెడ్డి, మలి రెడ్డి నవీన్ రెడ్డి, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ జమానాలో రాష్ట్రం తిరోగమనం

తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జగన్ జమానాలో రాష్ట్రం తిరుగమనం అయిందని వాస్తవాలు దాచేస్తూ.. బుగ్గన అసత్యాలు నిస్సిగ్గుగా సర్కారుపై బురదజల్లే యత్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికస్థితిపై వైసీపీ మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవనీ తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి బుగ్గన చేస్తున్న ప్రచారం అవాస్తవమని రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంగానే కనిపిస్తున్నాయన్నారు. జూలై 2024లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం, రాష్ట్ర ఆర్థిక శాఖ డేటా, కాగ్ (కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. శ్వేతపత్రం రాష్ట్ర ఆర్థికస్థితిని పారదర్శకంగా వివరిస్తుంది. వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అవినీతి, అప్పులు, అభివృద్ధి నిరోధాన్ని అది బయట పెడుతుందన్నారు. టీడీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఏ రాష్ట్రం ఎదగనంత త్వరగా ఆంధ్రప్రదేశ్ ఎదిగిందన్నారు.

రైతులను విస్మరించిన సీఎం: ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను విస్మరించారని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, పెద్దముడియం మండల పరిశీలకులు జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. గురువారం సాయంత్రం పెద్దముడియం మండలంలోని జంగాల పల్లె, సుద్దపల్లె గ్రామాలలో వైసీపీ గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పిఆర్, గిరిధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తుఫాను వల్ల పంటలు నష్టపోయిన అన్నదాతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పెట్టుబడి రాయితీ, పంటల బీమా ఇవ్వకుండా రైతులను పూర్తిగా విస్మరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెట్టుబడి రాయితీ, పంటల బీమా నష్టపోయిన రైతులందరికీ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్నదాతలకు నష్టపరిహారం ఇవ్వకుంటే రైతుల ఆగ్రహం చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి జెండాలను గ్రామాల్లో ఎగరవేయడంతో పాటు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేత నారపు రెడ్డి మోహన్ రెడ్డి, పెద్దముడియం పరిశీలకులు చిన్న కొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కడప, ముద్దనూరు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి గెలుపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కార్పొరేషన్ మేయర్ గా ఎన్నికైన సందర్భంగా పాక సురేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి ఈ సందర్భంగా గురువారం కడప జిల్లాలో కడప మేయర్ ఎన్నిక, జమ్మలమడుగు నియోజకవర్గంలోని ముద్దనూరు ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలవడం సంతోష్ దగ్గర విషయమని తెలిపారు. దోచుకో దాచుకో అన్న రీతిలో అవినీతికి పాల్పడ్డారు. రాష్ట్రంలో అన్ని రంగాలను అమ్మకానికి పెట్టారు. వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని అవసరం వచ్చినప్పుడు కూటమి ప్రభుత్వం కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైయస్సార్ కడప జిల్లా లో ఏడు నియోజకవర్గాల్లో కోటి సంతకాల సేకరణ భాగంగా నాలుగు లక్షల 60 వేల సంతకాలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ పాక సురేష్ కుమార్ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వెంకట సుబ్బారెడ్డి పులి సునీల్ కుమార్ కార్పొరేటర్. బాలస్వామి రెడ్డి నగర యువజన విభాగం అధ్యక్షుడు గంటి నాగేంద్ర ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు 'పే స్కేల్' ఇవ్వాలి

విశాలాంధ్ర- అట్లూరు: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లకు సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకారం శ్రమకు తగ్గ వేతనం ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం డిమాండ్ చేశారు. విఆర్ఏ లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న విజయవాడ నగరం మంగళగిరి లోని సి సి ఎల్ ఏ. చీఫ్ కమిషనర్ ప్రధాన కార్యాలయం ఎదుట రాష్ట్రంలోని సుమారు 20.000 మంది వీఆర్ఏలు పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అట్లూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అసోసియేషన్ మండల కార్యదర్శి పి. రామమోహన్ అధ్యక్షతన వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బత్తెన బాల నరసింహులు. మాడవూరు పుల్లయ్య. ఓబయ్య. షేక్ బాషా సాకే వెంకటేష్. మల్లికార్జున. గురవయ్య. అరుణావతి. లక్ష్మీదేవి. తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసీపి నాయకులు

విశాలాంధ్ర - రామాపురం : విజయవాడ టీడీపీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో గురువారం వైసీపీ నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ పార్టీలో చేరిన వీరబల్లి నాగ బసిరెడ్డి, నాగ సునీల్ కుమార్ రెడ్డి, లోకేష్ , అల్లిభాష, పేట మధు, పేట శ్రీకాంత్, హరి రెడ్డి, అంజాద్ భాషా, షేక్ జిలానీ, షేక్ వల్లి, పెదరాయుడు, షేక్ అన్వర్, షేక్ కరిముల్లా. ఈ కార్యక్రమంలో పోలి సుబ్బారెడ్డి. భాస్కర్ రెడ్డిఅంజన రెడ్డి. సురేష్ రెడ్డి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన గీతాంజలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర -రాజంపేట : గీతాంజలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు అట్టహాసంగా ప్రారంభించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసే ఈ క్రికెట్ పోటీలు సంక్రాంతికి ఒక నెల ముందే ప్రారంభమై సంక్రాంతికి పూర్తి అవుతాయి. గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంభావు వెంకట రమణ తనయుడు వినయ్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసే ఈ క్రికెట్ టోర్నమెంట్ గత కొన్ని సంవత్సరములుగా బాగా ప్రాచుర్యంలోకి రావడమే కాకుండా రాజంపేట నియోజవర్గం నుండే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పేరెన్నిక గన్న 50 బృందాలు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. దాదాపు నెల రోజులు జరిగే ఈ పోటీలలో పాల్గొనే అన్ని బృందాలకు అన్ని వసతులు కల్పించడమే కాకుండా మొదటి బహుమతిగా రూ 50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ 30 వేలు సంక్రాంతికి ఒక రోజు ముందు జరిగే ఫైనల్ లో బహుకరిస్తారు. ఈ గీతాంజలి ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించిన రాజంపేట ఇంచార్జి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ యువక్రీడాకా రులను ప్రోత్సహించడం కోసం ప్రతి ఏటా ఈ విధంగా పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న రమణ అభినంద నీయుడని, అలాగే వారి తనయుడు కూడా వారి బాటలోనే నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా సమాజానికి సేవలు అందిస్తున్నాడని కొనియాడారు. ఈ ప్రారంభోత్సవానికి అశేషంగా తరలి వచ్చిన కూటమి నాయకులను సంభావు రమణ ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు నాయుడు, సంజీవ రావు, నాగేశ్వర్ నాయుడు, శామీర్ భాష, గుల్జార్ భాష, నరసింహ, చెంగల్ రాయుడు, సుబ్రమణ్యం, అదృష్ట, సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఫార్మసీ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర -రాజంపేట: స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో నాలుగోవ సంవత్సరం ఫార్మా డీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి డి. గణేష్ ఇటీవల నిర్మల ఫార్మసీ కళాశాల గుంటూరు జిల్లా వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ కాంపిటీషన్ పరుగు పందెంలో రెండో బహుమతి సాధించార ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని పొందిన గణేష్ ని, కళాశాల స్పోర్ట్స్ అధికారి డాక్టర్ ఎం. మధు ని అన్నమాచార్య యూనివర్సిటీ కార్యదర్శి సి. గంగిరెడ్డి, కళాశాల కోశాధికారి సి. అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి. ఎల్లారెడ్డి, చైర్మన్ డాక్టర్ సి. రామచంద్ర రెడ్డి లు అభినందించడం జరిగిందన్నారు.

వర్షపు నీటి నిలువలపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-బద్వేలు : స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలోరెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ అధ్యక్షతన కమీషనర్ నరసింహారెడ్డి ,గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఆర్టీసీ సమస్యలతో పాటు ,పట్టణ సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆర్టీసి బస్ స్టాండ్, ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ , ఆర్టీసీ గ్యారేజ్ లలో వర్షపు నీరు నిలవడం , డిపో మేనేజర్ నివాస సముదాయం ఖాళీగాఉండటంవలన అక్కడ అపరిశుభ్ర వాతావరణం ఏర్పాటుకు నిర్ణయించారు. సమావేశం ఆర్టీసీ డిపో బస్ స్టాండ్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్, డిపిటీవో గోపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస శర్మ , బద్వేల్ టౌన్ ప్లానింగ్ అధికారి చంద్ర మోహన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోతురాజు ,బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్, , టిపిబిఓ నరసయ్య తో పాటు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో రబీ సీజనుకు సరిపడా యూరియా నిల్వలు

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో రబీ సీజన్ కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, కృత్రిమంగా యూరియా కొరతను సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2025-26కు గాను అన్ని పంటలకు అవసరమైన 18071 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 1.10.2025 నాటికి 4119 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభనిల్వలు అందుబాటులో ఉన్నాయని, 31.12.2025 వరకు అన్నమయ్య జిల్లాకు మొత్తం 6124 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 6250 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ డిసెంబర్ ఆఖరికి ఇంకనూ 1546 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందన్నారు. ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు బస్తాపై ముద్రించిన ఎంఆర్ పి ధరలను చూసుకుని, దాని ప్రకారం పైకము చెల్లించి, తప్పని సరిగా డీలరు నుండి రసీదు ఉండాలని రైతులకు సూచించారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎరువులను మళ్లింపు చేసిన, ఎంఆర్ పి ధరల కంటే అధిక ధరలకు విక్రయించిన ఎడల, వారి యొక్క లైసెన్స్ లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఐసిటీసి కౌన్సిలర్ గా ఎంపికైన లోకేష్

విశాలాంధ్ర-వాల్మీకిపురం : జిల్లా స్థాయి ఉత్తమ ఐసీటీసీ కౌన్సిలర్గా ఎంపికైన లోకేష్ను స్థానిక ప్రభుత్వాసుపత్రి సిబ్బంది అభినందించారు. గురువారం స్థానిక ఆసుపత్రిలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ మాలతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని లోకేష్ అందుకున్నారు. అనంతరం మెడికణ ఆఫీసర్ మాట్లాడుతూ లోకేష్ ప్రభుత్వాసుపత్రి పరిధిలో ఎన్నో విద్యాలయాలు, పబ్లిక్ ప్రదేశాలలో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన సదస్సులను విజయవంతంగా నిర్వహించారని, అలాగే యువతలో అవగాహన పెంచారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా మొగల్ ఇర్షాద్ అలీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మొగల్ ఇర్షాద్ అలీను నియమించినట్లు ఆయన తెలిపారు. గురువారం రాయచోటి కాంగ్రెస్ కార్యాలయం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు నుండి నియామక పత్రం అందుకున్నట్లు మొగల్ ఇర్షాద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతనికి కృషి చేస్తామని మండల పరిసర ప్రాంత గ్రామాలన్నిటిని సమానమైన అభివృద్ధి కోసం అలాగే పేద సామాన్య ప్రజల హక్కులపై పోరాడుతానని, రాబోవు రోజులలో కార్యాచరణ రూపొందించుకొని ప్రజల సమస్యలపై పోరాడతానని జిల్లా నాయకత్వం ఆదేశాలను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకుని ప్రజాధరణ చూరగొనేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతానన్నారు. జిల్లా నాయకత్వం నాపై నమ్మకంతో నన్ను లక్కిరెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షులుగా నియమించినందుకు డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్, రాయచోటి పట్టణ అధ్యక్షులు షేక్ బాబా సర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేట్ ప్రపంచానికి దారితీసే పాఠాలపై అవగాహన

విశాలాంధ్ర-రాజంపేట: కార్పొరేట్ ప్రపంచానికి దారి తీసే పాఠాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అమెజాన్ స్పెషలిస్ట్ ముజీబ్ భాష అన్నారు. గురువారం రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో బిల్డింగ్ బ్రిడ్జెస్ ఫ్రమ్ క్యాంపస్ లెర్నింగ్ టు కార్పొరేట్ లీడర్షిప్ అనే అలుమి-స్టూడెంట్ ఇంటరాక్షన్ కార్యక్రమానికి అమెజాన్ హైదరాబాద్‌లో హెచ్ ఆర్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న స్. ముజీబ్ బాషా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో స్ఫూర్తిదాయకంగా సంభాషించారు. ఈ సందర్భంగా స్. ముజీబ్ బాషా మాట్లాడుతూ కార్పొరేట్ రంగంలో విద్యార్థులు ఎదుర్కొనే అవకాశాలు, సవాళ్లు, కెరీర్‌లో ఎదగడానికి అవసరమైన కీలక నైపుణ్యాలు, ప్రొఫెషనలిజం, టీమ్‌వర్క్, లీడర్షిప్ క్వాలిటీస్, మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇంట ర్వ్యూలలో ఎలా ప్రవర్తించాలి, హెచ్ఆర్ దృష్టిలో అభ్యర్థుల అంచనా విధానం, ఆకర్షణీ యమైన రిజ్యూమ్ తయారీ వంటి అంశాలను ప్రాక్టికల్ ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. అదనంగా, ఎం.ఎన్.సీ కంపెనీల్లో కెరీర్ నిర్మాణం, ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ అవకాశాలు, పెర్ఫార్మన్స్ అప్రైసల్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాల గురించి, మారుతున్న టెక్నాలజీలపై నిరంతర అవగాహన గురించి విలువైన సూచనలు అందించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎంబీఏ విభాగాధిపతి డా. టీ. నవనీత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కార్పొరేట్ కల్చర్‌పై అవగాహన పెంపొందించడమే కాకుండా, కెరీర్ ప్లానింగ్‌కు అవసరమైన స్పష్టతను కూడా అందిస్తాయని అన్నారు. ఎంబీఏ ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు వైభవంగా శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో 13వ తేదీన శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం పర్యవేక్షణలో గోవిందమాల భక్తబృందం ఆధ్వర్యంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నట్లు గోవిందమాల దీక్షదారులు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వజనుల సుభిక్షార్థం, లోకకళ్యాణం, పుర ప్రజలు, భక్తులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ కళ్యాణోత్సవాన్ని జరుపుతున్నా మన్నారు. గతంలో 2022లో శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు స్వామివారు పట్టణానికి చేరుకుంటారని ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు నుంచి మంగళవాయిద్యాలు, చక్కభజన, కోలాటం, కళా బృందాల ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర మున్సిపల్ హైస్కూల్ వరకు జరుగుతుందన్నారు. అలాగే టీటీడీ కళాకారులతో అన్నమాచార్య కీర్తనల ఆలాపన ఉంటుందని తెలిపారు. కళ్యాణోత్సవం అనంతరం 10వేల మంది పైగా భక్తులకు అన్నప్రసాద వినియోగం ఉంటుందని, ఇందుకోసం 20 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. భక్తులు స్వామి, అమ్మ వార్లను దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించాలని గోవిందమాల దీక్షదారులు కోరారు.

మానవసేవే-మాధవసేవ..మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జమ్మలమడుగు వద్దిరాల నందు నివాసం ఉంటున్న చాపిరాల్ల రామ సుబ్బమ్మ (85) అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం 3.00 గంటలకు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా, కిరణ్, అశోక్, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, ప్రసన్న కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150అనే ఈ నెంబర్ లకు సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు విద్యుత్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బాల సంజీవులు తెలిపారు. లైన్ మార్పు కారణంగా ఉదయం 10నుంచి మధ్యాహ్నం1.30గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. తప్పని పరిస్థితులలో తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రైతులు, ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచే బాధ్యత న్యాయవాదులదే

ఐఏఎల్ డైరీల ఆవిష్కరణలో జిల్లా జడ్జి యామిని

విశాలాంధ్ర-కడప రూరల్ : మనదేశంలోని కార్యనిర్వాహక వ్యవస్థలు చేసే చట్ట వ్యతిరేక చర్యలను కనిపెట్టి అవి సరైన మార్గంలో నడవడానికి న్యాయవ్యవస్థ పనిచేసే విధంగా రాజ్యాంగం న్యాయవ్యవస్థకు హక్కులు కల్పించిందని అందుకే న్యాయవ్యవస్థకు ఉన్నతమైన గౌరవం మన దేశంలో ఉన్నదని ఆ గౌరవాన్ని నిలబెట్టే బాధ్యతను న్యాయవాదుల పైనే ఉంటుందని కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని అన్నారు. గురువారం సాయంత్రం భారత న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ నేతృత్వంలో ఐఏఎల్ 2026 డైరీలను ఆమె విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మనదేశంలోని న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తితో పాటు అత్యున్నత స్థానం ఉన్నదని బాధితుల హక్కుల రక్షణ కవచంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని న్యాయవ్యవస్థకు ఉన్న ఈ గౌరవాన్ని మరింత పెంచడానికి న్యాయవాదుల పై ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆనంద్ కుమార్ జిల్లా నాయకులు నాగ ముని,రాజగోపాల్ రెడ్డి బి ఎన్ అక్బర్ అలీ ఖాన్, ఎన్ వెంకట్ శివ సుబ్బరామయ్య, నాగభూషణం సూర్యనారాయణ రెడ్డి, ప్రభావతి ఆయేషా,రాఘవేంద్ర అట్లూరి బాలసుబ్బయ్య

తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎంపీపీ ఎన్నిక

విశాలాంధ్ర - ముద్దనూరు : మండల కేంద్రం లో ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అంతకు ముందు ఉన్న ప్రదీప్ కుమార్ రెడ్డి సర్వసభ సమావేశాలకు గైర్హాజ రయ్యారు. కారణంగా అతనిని ఎంపీపీ పదవి నుండి తొలిగించారు.కాగా గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నికను అధికారులు నిర్వహించారు. ఈ ఎన్నికలో మొత్తం 9 మంది ఎంపీటీసీ లు ఉండగా వైసీపీ కి చెందిన 6 మంది ఎంపీటీసీ లు హాజరయ్యారు. 6 మంది ఎంపీటీసీ లు ఏకగ్రీవంగా కొత్రపాడు గ్రామానికి చెందిన వెన్నపూస పుష్ప లత ను ఎనుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వెన్నపూస పుష్పలత కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ విలేకర్లతో మాట్లాడుతూ ఎవరెన్ని ప్రలోభాలు పెట్టిన ఎంపీటీసీ లు అందరు ఏకగ్రీవంగా ఎంపీపీ ని ఎన్నుకుందకు ఎంపీటీసీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్ ఫర్ యంగ్ మైండ్స్‌పై సెమినార్

విశాలాంధ్ర-మదనపల్లె:

మదనపల్లె సమీపం లో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం వారు ఎంట్రప్రెన్యూర్ షిప్ ఇన్ ఇండియా: ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్ ఫర్ యంగ్ మైండ్స్" అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ యూనివర్సిటీ లో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ క్రిష్ణారెడ్డి చిట్టెడి పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పారిశ్రామిక వేత్తగా ఎదగడానికి ఉన్న మెళకువలను మరియు ప్రాముఖ్యతను వివరించారు. టెక్నాలజీ పురోగతి, డిజిటల్ సేవలు, ఈ-కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధస్సు , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాల్లో కొత్త వ్యాపారాలు స్థాపించేందుకు విస్తృత అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు . భారతదేశంలో యువ పారిశ్రామిక వేత్తలకు లభిస్తున్న అవకాశాలు, స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో ఉన్న వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, డిజిటల్ యుగంలో వచ్చే కొత్త వ్యాపార మార్గాలు గురించి సమగ్రంగా వివరించారు. అలాగే యువత ఎదుర్కొనే సవాళ్లు, మార్కెట్ పోటీ, ఆర్థిక వనరుల సమీకరణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఎంతో సహాయ సహకారాలను అందిస్తున్నాయని, వాటిని విద్యార్థులు ఏవిధంగా అందిపుచ్చుకోవాలో తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో అందుబాటులో ఉన్నవంటి పథకాల గురుంచి తెలియజేశారు. విద్యార్థులకు ఎన్నో ఆలోచనలు ఉంటాయని, ఆ ఆలోచనల నుండి వాస్తవికతకి ఎలా తీసుకెళ్లాలో ముందుగా తెలుసుకోవాలని ఆయన అన్నారు. దేశం ప్రగతి పథంలో ముందుకెళ్లాలంటే పరిశ్రమలను అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ , ప్రొఫెసర్ అండ్ డీన్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి , కో ఆర్డినేటర్ కె ఎలియ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ యుగంలో బాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన

విశాలాంధ్ర - లింగాల : మండలంలోని వెలిదండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా భద్రత, బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ ఆదేశాల మేరకు, రూరల్ సీఐ ఎన్.వి. రమణ పర్యవేక్షణలో లింగాల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి విద్యార్థినులతో సమావేశమై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మహిళలు, బాలికలు ఎక్కువగా సైబర్ నేరాలకు గురవుతున్నారని పేర్కొన్నారు.

స్మశానవాటిక మరమ్మత్తులు

టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు

విశాలాంధ్ర - సుండుపల్లె : అగ్రహారంలోని స్మశాన వాటికను టిడిపి మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడుల చొరవతో వారి సొంత నిధులతో సుండుపల్లి మండల కేంద్రంలోని అగ్రహారం గుట్ట పక్కన ఉన్న హిందు స్మశాన వాటికు మరమ్మత్తులు చేయించారు.ఏళ్ల తరబడి కంపచెట్లతో పిచ్చి మొక్కలతో ఉన్న స్మశాన వాటికకు చప్పిడి సోదరులు మరమ్మతులు చేయించడం వలన సుండుపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,జగదీష్ స్వామి టిడిపి నాయకులు చంద్రశేఖర్ రాజు,సిద్దయ్య,మస్తాన్, పాపరాజు,వెంకటేష్,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ క్రికెట్ టోర్నమెంటులో ఎర్రగుంట్ల మండల జట్టు విజయం..

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : జమ్మలమడుగు డివిజన్ స్థాయి టీచర్స్ టోర్నమెంటులో భాగంగా చాపాడు సమీపంలోని సిబిఐటి కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ లో ఎర్రగుంట్ల మండల టీచర్స్ జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. కొండాపురం మండల టీం ను ఆరు పరుగుల తేడాతో ఓడించి విజేతగా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎర్రగుంట్ల జట్టు నిర్ణీత15 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ కు దిగిన కొండాపురం టీం ఎర్రగుంట్ల జట్టు బౌలర్లు కట్టు దిట్టంగా బౌలింగ్ చేయడంతో 78 పరుగులకే ఆల్ వుట్ అయి ఓటమి చవి చూసింది. నిర్వాహకులు విజేత జట్టు సభ్యులను అభినందిస్తూ టోపీలు, మెమెంటోలు పంపిణీ చేశారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా లీలా కృష్ణ..

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శిగా ఎర్రగుంట్ల కి చెందిన చంద్రగిరి లీలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడప జిల్లా లో ముగిసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తనను కడప జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల లీలకృష్ణా కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర - నందలూరు : మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పథకం ప్రవేశ పెట్టిందని,ఇది మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం మండలం లోని కోనాపురం సోమశిల వెనుక జలాల నందు మత్స్యశాఖ అధికారులు, పార్టీ ముఖ్య నాయకులతో కలసి ఆయన 11,1 లక్ష చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. అదేవిధంగా మత్స్యకారుల ఉపాధిని మెరుగుపరిచి,వారిని ఆర్థికంగా మెరుగుపరిచే లక్ష్యంతో నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.చేప పిల్లల పెంపకాన్ని పక్కాగా పర్యవేక్షించాలని,నిర్లక్ష్యం వహించవద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, కడప జిల్లాల మత్స్యశాఖ అధికారులు సుస్మిత, నాగయ్య, రాజంపేట పశుసంవర్తక శాఖ అధికారి విజయభాస్కర్, ఎఫ్డిఓ లు బాలరాజు, సుబ్బ నరసయ్య, మోహనకృష్ణ, రెవిన్యూ అధికారి శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికీ దాల్మియా కృషి..యూనిట్ హెడ్ ప్రియ రంజన్

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని చిన్న కోమెర్ల గ్రామంలో ఉన్న ప్రముఖ సిమెంట్ షుగర్ కాంక్లో మేరె దాల్మియా భారత్ గ్రూప్ వ్యవస్థాపకుడు అయిన జైదయాల్ దాల్మియా 121వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా డిసెంబర్ 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కడప యూనిట్ హెడ్ ప్రియరంజన్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం విలేఖరులతో యూనిట్ హెడ్ మాట్లాడుతూ దాల్మియా భారత్ లో సేవా దివాస్ అనేది వ్యవస్థాపకుడు మాత్రమే కాదని విలువల ప్రతిరూపమన్నారు. పచ్చదనం పెంపు, కమ్యూనిటీ ప్రదేశాల పునరుద్ధరణ,బలహీన వర్గాలకు సేవ వంటి కార్యక్రమాలు సమగ్ర బాధ్యత అభివృద్ధి పట్ల మా కట్టుబాట్లను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. గత 16 ఏళ్లలో గ్రూప్ విక్రయాలు 24% పెరిగి 2022లో 13వేల కోట్లు సాదించడం హర్షనియమన్నారు. 1939లో కార్యకలాపుల ప్రారంభించిన దాల్మియా భారత్ దేశ తయారీ రంగంపై కీలక ప్రభావం చూపిస్తోందని సిమెంట్ రంగంలో 2006 నుంచి విస్తృత సామర్థ్యం సాధించిన ఈ గ్రూప్ ప్రపంచంలో అత్యల్ప కార్బన్ ఫుట్ ప్రింట్ కలిగిన ఏకైక సిమెంట్ కంపెనీగా నిలిచిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మీడియా మేనేజర్ జయరాం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థుల జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని, పెంపొందిస్తాయి

జాతీయ దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుడు అలుసూరి శివకోటి

విశాలాంధ్ర - నందలూరు : క్రీడలు విద్యార్థుల జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని, మనోత్సర్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జాతీయ దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుడు అలుసూరి శివకోటి పేర్కొన్నారు. అల్ హాది వెల్ఫేర్, హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సహకారంతో డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కడప నగరం నందు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ-కడప వారి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు కార్యక్రమంలో, విద్యార్థులను ఉద్దేశించి జాతీయ దివ్యాంగ భారత క్రికెట్ క్రీడాకారుడు శివకోటి ప్రసంగించారు. క్రీడల పట్ల మక్కువతో, ఏకాగ్రతతో మీ ముందున్న లక్ష్యాన్ని చేధించడంలో కష్టపడి పని చేస్తే, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన విద్యార్థులకు, యువతకు పలు కీలక సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలుసూరి శివకోటిని విద్యార్థులు, మేధావులు, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ కమిటీ,అల్ హాది వెల్ఫేర్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ అసోసియేషన్ వారంతా జాతీయస్థాయిలో క్రీడల్లో భారతదేశానికి వివిధ సేవలందించిన శివకోటిని ఘనంగా సత్కరించారు.

తిరుమలకు లింగాల నుంచి భక్తుల పాదయాత్ర

విశాలాంధ్ర - లింగాల : లింగాల గ్రామం నుండి గురువారం నాడు తిరుమలకు భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. లింగాల గ్రామ భక్తులతో పాటు కర్ణపాపయ్య పల్లి, గుణకణపల్లి, పెద్దకూడాల తదితర గ్రామాల నుండి సుమారు 30 మంది భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొని తిరుమలకు బయలుదేరారు. పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తవ్వాలని, వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని భక్తులు ప్రార్థిస్తూ యాత్ర ప్రారంభించినట్లు పాదయాత్ర ఆర్గనైజర్ అలవలపాటి శివరామకృష్ణారెడ్డి తెలిపారు.

ప్రజాక్షేత్రంలో గెలవలేని మంచూరి మాజీ సీఎం జగన్‌ను విమర్శించడం తగదు :పోలి రెడ్డి

విశాలాంధ్ర - గోపవరం : ప్రజాక్షేత్రంలో గెలవలేని డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై పరకా మణి చోరీ విషయంలో జగన్ పాత్ర ఉన్నదని విమర్శలు చేయడం హాస్య స్పదంగా ఉందని బద్వేల్ జెడ్పిటిసి వైఎస్ఆర్సిపి రాష్ట్రసంయుక్త కార్యదర్శి వంకెల పాలి రెడ్డి ఘాటుగా విమర్శించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డీసీసిబి చైర్మన్ ఏదో కాంట్రాక్ట్ వర్క్ చేసుకుంటూ ఎప్పుడు కూడా ఎక్కడ ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనలేదని ఇప్పుడు ఏదో ఒకరకంగా డీసీసిబీ చైర్మన్ పదవి తెచ్చుకొని ఐదు సంవత్సరాల ప్రతిపక్షంలో ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న మానేత జగన్మోహన్ రెడ్డి పై ఈ విధమైన ఆరోపణ చేయడం తగదని ఆయన అన్నారు మా నేతపై ఇలాంటి విమర్శలు చేయడం వారి విజ్ఞతకె వదిలేస్తున్నామని ఆయన అన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని కృష్ణ మందిర్‌లో వారం రోజులు పాటు నిర్వహించిన భాగవత సప్తాహం కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. భూమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆయన తండ్రి సోమేశ్వర రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు గంగిరెడ్డి, గౌరవాధ్యక్షులు మదూరు శేషయ్య, రమణారెడ్డి, కదిరి లక్ష్మీనరసింహస్వామి భాగవతం అధ్యక్షురాలు మహేశ్వరి, దంతలపల్లి భాగవతం అధ్యక్షులు రామ కంచిరెడ్డి, మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా క్రీడాకారులకు ప్రత్యేక ప్రాధాన్యత: ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతిభా క్రీడాకారులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.పులివెందుల పట్టణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అంతర్ జిల్లా హాకీ టోర్నమెంట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నదే సీఎంచంద్రబాబు ఆశయమన్నారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలలో వెసులుబాటు లభిస్తుందన్నారు.

హాకీ టోర్నీ విజేత కడప : పులివెందుల పట్టణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈ పోటీలలో కడప జట్టు విజేతగా నిలిచింది. అలాగే రెండవ స్థానంలో విశాఖ, తృతీయ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లాల జట్లు నిలిచాయి. టోర్నీ విజేతలకు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

సరిహద్దు బస్సు సర్వీస్‌లో స్త్రీ శక్తి అమలు చేయండి



విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: పెద్దతిప్పసముద్రం మండలం కర్ణాటక సరిహద్దు గ్రామాల మహిళలకు ఆర్టీసీ బస్సులలో స్త్రీ శక్తి ఉచిత ప్రయాణం అమలు కావడం లేదంటూ రవాణా శాఖ మంత్రిమండిపల్లె రాంప్రసాద్ రెడ్డి కి పిర్యాదు చేసారు. మండలానికి చెందిన టీడీపీ నాయకులు చంద్రమోహనరెడ్డి, బీసీ నాయకుడు తలారి రామచంద్ర అమరావతి సెక్రటేరియట్ రవాణా శాఖ మంత్రి ని కలసి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. ఇన్ని రోజులు ఈ పతకం అమలు అయంది వరంరోజులుగా కర్ణాటక బర్డర్ చెలూరు వెళ్తున్న బస్సు లో మహిళలకు ఉచిత ప్రయాణం నిలిపివేయడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను 26 తేదీ లోపల పరిష్కారం చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు వారి తెలిపారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైఎస్సార్ కడప జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) జిల్లా సర్వసభ్య సమావేశం కడప నగరంలోని విశ్వేశ్వరయ్య భవనంలో డిసెంబర్ 11, 2025న ఘనంగా నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు యు. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బి.రామ లింగారెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టం-2003కి 2025 సవరణలు పేరుతో అక్టోబర్ 9న పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును తీవ్రంగా ఖండించారు. 57 పేజీల ముసాయిదా పూర్తిగా డిస్కమ్స్‌ను కార్పొరేట్లకు అప్పగించే విధంగా రూపు దిద్దుకుందన్నారు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ కార్మికుల రక్షణకు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడం తప్పనిసరి అన్నారు. జిల్లా నాయకుడు ఎం. బాలకాశి మాట్లాడుతూ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత, కాంట్రాక్ట్-ఔట్ సోర్సింగ్ కార్మికులకు డైరెక్ట్ పేమెంట్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. శివయ్య మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారంపై యూనియన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కే. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎనర్జీ అసిస్టెంట్లకు షరతులేని ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, పదోన్నతుల విషయంలో అన్యాయం జరిగితే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. డిస్కం అధ్యక్షుడు వి. సురేష్ బాబు మాట్లాడుతూ ఎస్పీడీసీఎల్ పరిధిలో కార్మికుల సమస్యలపై రాజీపడకుండా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి నాగ లిసుబ్బారెడ్డి మాట్లా డుతూ అన్ని విభాగాలూ ఏకతాటిపైకి వచ్చి పనిచేస్తే యూనియన్ మరింత బలపడుతుందన్నారు.ఈ కార్యక్రమ వివరాలను జిల్లా కార్యదర్శి కె. బ్రహ్మానందరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృపాకర్, ప్రతాప్ రెడ్డి, రవీంద్రారెడ్డి, రామచంద్ర రెడ్డి,ట్రాన్స్‌కో నుంచి గోపాల్, కాంట్రాక్టర్ వర్క్స్ ం కే. నాగిరెడ్డి, సురేష్, ఆది కేశవరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రమేష్,, స్పాట్ బిల్లింగ్ యూనియన్ నాయకులు గఫార్ గఫార్ కిరణ్, పాల్గొన్నారు.

అసత్య వార్తలు రాస్తే లీగల్ చర్యలు తప్పవు: టీడీపీ ఇంచార్జ్ రఘునాథరెడ్డి

=విశాలాంధ్ర-వేంపల్లి: వాస్తవాలు తెలుసుకోకుండా తనపై అసత్య వార్తలు రాస్తే సహించేది లేదని, అలాంటి వారిపై చట్టపరంగా (లీగల్) కఠిన చర్యలు తీసుకుంటామని వెంపల్లె టీడీపీ మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. తనపై జరుగుతున్న విషప్రచారాన్ని, భూకబ్జా ఆరోపణలను ఆయన గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. "నేను ఎక్కడా భూకబ్జాలకు పాల్పడలేదని మాది వ్యవసాయ కుటుంబం. రైతు బిడ్డగా వ్యవసాయం చేసుకుంటూ, మరోవైపు ప్రజాసేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చాను తప్ప.. అక్రమార్జన కోసం కాదన్నారు. నాకు ఎలాంటి ఫ్యాక్టరీలు గానీ, బినామీలు గానీ లేవు" అని స్పష్టం చేశారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మండల కార్యదర్శి తక్కెల షరీఫ్, జబిబుల్లా, దక్కా రమేష్, బాలకృష్ణారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, సెట్, ఫయాజ్, మిలిటరి శివ టిడిపి నేతలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు మడితాడు పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర - సుండుపల్లె : జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల మడితాడు విద్యార్థి షేక్ ఇషాన్ కు బేస్బాల్ అండర్-14 రాష్ట్ర జట్టులో చోటు దొరికింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబీదుల్లా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్వీ ఎస్ఐఐ జాతీయ స్థాయిలో నిర్వహించే బేస్ బాల్ క్రీడలకు మడితాడు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి షేక్ ఇషాన్ జనవరి 2 నుంచి 6 వరకు ఢిల్లీలో జరిగే ఎస్.జిఎఫ్ఐ జాతీయ స్థాయి బేస్ బాల్, పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ క్రీడా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరులోని ఉన్నత పాఠశాల లో గత నెల 29 నుంచి ఈనెల ఒకటవ తేది వరకు జరిగిన అండర్-14 బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యార్థి షేక్ ఇషాన్ తన సత్తా చాటి జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికై నందుకు గాను ప్రధానోపాధ్యాయులు అబీదులా ఎస్టీయు నాయకులు ఆరిఫుల్లా ఉపాధ్యాయులు విద్యార్థి ఇషాన్ మరియు పిడి శివాజీ నాయక్ లకు శాలువ మెమోంటో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, తహసీన్ తో పాటు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తిత్వం నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం వాజ్ పాయి

విశాలాంధ్ర-మదనపల్లె: మహోన్నత వ్యక్తిత్వం నిలువెత్తు నిజాయితీకి నిదర్శనం తన జీవితాన్నే భారతదేశ సౌభాగ్యానికి అంకితం చేసిన మహా పురుషుడు మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్ పాయి అని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్, జనసేన పార్టీ మదనపల్లి ఇంచార్జి గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. గురువారం మదనపల్లి కమ్మవీధి నందు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీన మదనపల్లి అన్నమయ్య సర్కిల్ లో మాజీ ప్రధానిమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణకి జనసేన,తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమిలోని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్,అడప సురేంద్ర,బండి మనోహర్,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లిక, పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డమ్మ, ఏఎంసి డైరెక్టర్ గడ్డం లక్ష్మీపతి, పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు కంటి తుడుపు చర్యలే: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం, పంచాయతీ కార్య దర్శిపేరును పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్చడం ఈ చర్యలను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ న రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ చర్యలు కేవలము కంటి తుడుపుచర్యలు మాత్రమే అని అన్నారు. గ్రామీణ స్థానిక ప్రభుత్వాలైన గ్రామపంచాయతీలు , మండల పరిషత్తులు ,జిల్లా పరిషత్తులు నిధులు లేక అధికారాలు లేక నీరసంచి ,నిర్వీర్యమై ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఉత్సవ విగ్రహాలుగా మేక పోతు గారకాయలుగా తయారయ్యాయని అన్నారు. కూటమి ప్రభుత్వానికి , ప్రత్యేకించి సంబంధిత శాఖ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అపవన్ కళ్యాణ్ కు పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే క్రింద పేర్కొన్న అంశాలు అమలు చేయాలని తులసి రెడ్డి సూచించారు. స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ ను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నివేదికను అమలు

చేయాలి. పై అంశాలను అమలు చేసినప్పుడే పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి , ప్రత్యేకించి పవన్ కళ్యాణ్ కు సూచించారు.

వివేకానంద నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

అధ్యక్షుడిగా మధుసూదన్ కార్యదర్శిగా చంద్రశేఖర్ నాయుడు

విశాలాంధ్ర-మదనపల్లె:పట్టణంలోని తిరుపతి రోడ్డు వివేకానంద నగర్‌లో వివేకానంద నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో సభ్యులం దరూ కలసి అధ్యక్షుడిగా బి. మధుసూదన్, కార్యదర్శిగా, జె.చంద్రశేఖర్ నాయుడు, ట్రెజరర్గా సి.శ్రీనివాసులు జాయింట్ సెక్రటరీగా జి.గురుస్వామి కార్యవర్గ సభ్యులుగా వి.సుబ్బరాజు,సి.చౌడప్ప, జి.షామీర్ భాష,ఎం.కళ్యాణ్, ఏ.సాంబశివ, సి. సునీల్, ఏ.పురుషోత్తం రెడ్డి, సి.పతంజలి శాస్త్రి, జి. శివమ్మ, బి. చక్రధర్, సి వారధి రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులకు వివేకానంద నగర్ అసోసియేషన్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యవర్గం మాట్లాడుతూ వివేకానంద నగర్ ప్రాంతానికి సంబంధించి ఎప్పుడు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కార్యవర్గ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అటు అధికారులను, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని వారు సభ్యులకు హామీ ఇచ్చారు. పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు :ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆగ్రహం

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అలాగే కార్యాలయంలో సిబ్బంది ఎంత మంది అందుబాటులో వున్నారు.ప్రజల సమస్యల ఏ మేరకు పరిష్కారం అవుతున్నది,సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఉదయం ప్రజలు తమ సమస్యలపైన అధికారులను కలవడానికి కార్యాలయానికి వస్తే అందుబాటులో లేక పోవడం వలన కలిగే అసౌకర్యంపైన ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు లక్షల జనాభా కలిగిన పట్టణంలో సిబ్బంది బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తే సహించబోమన్నారు.ప్రతి రోజు ఉదయం 10:30 నుండి 12:30 వరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.మున్సిపల్ కార్యాలయం పనివేళల్లో సిబ్బంది బయట ఉండటంపైన ప్రజలకు జరిగే అసౌకర్యంపైన అసహనం వ్యక్తం చేశారు. కమీషనర్ ఉదయం ఆరు గంటలకే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారన్నారు. ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,పారిశుద్ధ్య విభాగం,తాగు నీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణతో అన్నివిభాగాలు బాధ్యతాయుతంగాపనిచేయా లన్నారు.

సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం పై న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : సివిల్ కేసులో జోక్యం చేసుకోవద్దని హిందూపురం న్యాయవాది అబ్దుల్ రహీం సర్కిల్ ఇన్స్పెక్టర్ ను అడిగినందుకు న్యాయవాదిని దుర్భాషలాడి స్టేషన్ నుండి గెంటివేసిన న సర్కిల్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని రాయచోటి బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించి మెయిన్ గేట్ వద్ద నిరసన తెలియజేశారు . ఈ సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష ఉపాధ్యక్షులు ధనంజయ్ కుమార్ , ఐ ఏ ఎల్ నాయకులు ఆనంద్ కుమార్, టి ఈశ్వర్ ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి, సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుయోధన,అడిషనల్ జూనియర్ తేజస్విని లను కలిసి సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం ఎక్కువైందని కోర్టు వారు ఇంజక్షన్ ఇచ్చినప్పటికీ ఇంజక్షన్ చెల్లదని పోలీసులు వ్యంగంగా మాట్లాడుతున్నారని న్యాయమూర్తులకు ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాలను దిక్కరించడం అంటే రాజ్యాంగాన్ని ధిక్కరించడమేనని ఈ సంస్కృతి బాధితుల హక్కులకు భంగకరమవుతుందని ఆర్థిక బలం అంగ బలం ఎవరికి ఉంటే పోలీసులు వారికి వత్తాసు పలుకుతూ న్యాయమూర్తులు ఇచ్చే ఆదేశాలను తుంగలోతొక్కుతున్నారని ఇది న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరమని బాధితులు హక్కులకు భంగకరమని ఇలాంటి పరిస్థితులను పోలీసుల ప్రవర్తనను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోన్యాయవాదులు కందుకూరి ఈశ్వరయ్య,చిన్నయ్య, టీవీ రమణ , రామాంజనేయులు, హెూమయోన్ భాష, నాగ ముని, ఇలియాస్ భాష, వరలక్ష్మి, మాధవి, శివకుమార్,నాగేంద్ర ,అంజి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇలా పొందండి.. కమిషనర్ శేషఫణి..

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : స్థానిక పురపాలక పరిధి బైపాస్ రోడ్డు వై జంక్షన్ సమీపంలోని ఎన్టీఆర్ కాలనీలోని టిడ్కో గృహాలకు సంబంధించి వాటి లబ్ధిదారులు రూ.450 దరఖాస్తు ఫీజు చెల్లించడంతో పాటు వారి రెండు ఫోటోలు, గృహ మంజూరు పత్రం నకలును విద్యుత్ కార్యాలయంలో సమర్పించి తమ గృహాలకు విద్యుత్ కనెక్షన్ పొందాలని మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. లబ్ధిదారులు త్వరితగతిన సద్వి నియోగం చేసుకోవాలన్నారు.

రక్తహీనత నియంత్రణకై ఐరన్ ఫోలిక్ మాత్ర-డా. గిరీష

విశాలాంధ్ర -పీలేరు: విద్యార్థులు ఆరోగ్యంగా రాణించడానికి అవసరమైన ఖనిజం, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్ర, అని డా:గిరీష పేర్కొన్నారు. గురు వారం డా:గిరీష పాఠశాల విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ మాత్రలు పంపిణీ చేసి సూచన సలహాలు ఇచ్చారు.రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గితే రక్తహీనత అంటామని, విద్యార్థి యొక్క అభివృద్ధి ఆలస్యానికి ఇదో కారణం కావచ్చునని , కావున విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదిగి, వారి విద్యాభ్యాసములో మెరుగైన పనితీరు కనపర్చడానికి ప్రతి గురువారం పాఠశాలలో పంపిణీ చేసే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రతో పాటు నిత్యం ఐరన్ అధికంగా లభించే ఆహార పదార్థాలైన, సీజన్ లో స్థానికంగా లభ్యమయ్యే తాజా పండ్లు, ఆకుకూరలు,కాయగూరలు, వినియోగించుకుంటు వ్యక్తిగత శుభ్రత విధిగా పాటించాలని డా:శ్రీగిరీష విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య, కృష్ణయ్య టీచర్లు,విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైలు స్టాప్ కోసం కేంద్రమంత్రికి వినతి ఎంపీ మిథున్ రెడ్డి

విశాలాంధ్ర-గుర్రంకొండ : వాయల్పాడు పట్టణ ప్రజల ఎన్నాళ్లుగానో ఉన్న డిమాండ్‌కు ప్రతిస్పందనగా రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి కీలక చర్యలు ప్రారంభించారు. ప్రస్తుతం వాయల్పాడు రైల్వే స్టేషన్‌లో ఎలాంటి ఎక్స్‌ప్రెస్ రైలు ఆగకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ మిథున్ రెడ్డి ఇటీవల వాయల్పాడు పట్టణాన్ని సందర్శించారు.సందర్శన సందర్భంగా స్థానిక యువ నాయకుడు చింతల సాయి కృష్ణారెడ్డి ప్రజల తరపున వాయల్పాడులో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు అత్యవసరమని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను సమగ్రంగా వివరించిన సాయి కృష్ణారెడ్డి అభ్యర్థనను ఎంపీ తీవ్రంగా పరిగణమించారు. ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు అధికారిక వినతి పత్రం అందజేశారు. ప్రజా డిమాండ్ మేరకు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో రిక్వెస్ట్ స్టాప్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ తరపున సమస్యను పై స్థాయిలకు తీసుకెళ్లిన యువ నాయకుడు చింతల సాయి కృష్ణారెడ్డికి, అలాగే వెంటనే స్పందించి కేంద్రానికి ప్రతిపాదన పంపిన ఎంపీ పీవీ మిథున్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఎక్స్‌ప్రెస్ రైలు స్టాప్ కోసం అధికారిక నిర్ణయం త్వరలో వెలువడుతుందన్న ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

డిప్యూటీ ఎంపిడిఓగా రమణయ్య బాధ్యతలు

విశాలాంధ్ర -వేంపల్లి: వేంపల్లె మండల డిప్యూటీ ఎంపిడిఓగా రమణయ్య బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పదోన్నతులు కల్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో గాలివీడు ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రమణయ్య డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతి పొందారు. దీంతో వేంపల్లె మండలంలోని జీఎస్ డబ్యుఎస్ లకు కొత్తగా డిప్యూటీ ఎంపిడిఓగా బదిలీపై వచ్చారు. ఈనేపథ్యంలో గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఓగా రమణయ్య బాధ్యతలను స్వీకరించడంతో కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయం అధికారులు ఆయనను శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలకు మెరుగైన సేవాలు అందించేందుకు సిబ్బంది సహకరించాలని కోరారు. జీఎస్ డబ్యుఎస్ డిప్యూటీ ఎంపీడీవో నాయకత్వంలో గ్రామ సచివాలయం కార్యకలాపాలు బలోపేతం అవుతాయని పలువురు సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ నిబద్ధత, నిజాయితీ, సేవాభావం కలిగిన అధికారిగా మంచి పేరును సంపాదించిన వ్యక్తి రావడం సంతోషంగా ఉందని డిప్యూటీ ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రఘునాథ్ రెడ్డి, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయం :ఏఎంసీ చైర్మన్ పురం రామూర్తి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు టీటీడీ బోర్డు మెంబర్ హరి ప్రసాద్, పీలేరు మార్కెట్ యార్డ్ ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పలుకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామమూర్తి, హరి ప్రసాద్‌లను కూటమి నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ప్రాంత అభివృద్ధి, రైతుల సంక్షేమంపై చర్చించారు. పీలేరు ప్రాంత రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి, రైతులకు మెరుగైన ధరలు, సౌకర్యాల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. రైతులు శ్రమించి పండించే పంటకు న్యాయమైన ధర దక్కేలా ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకునేందుకు తామంతా కలిసి పనిచేస్తామని తెలిపారు. ప్రాంత అభివృద్ధి కోసం రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి పీలేరు మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన చర్యలపై చర్చిస్తూ, రైతులకు అనుకూలమైన విధానాలను అమలు చేయడంలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ దినేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు జనసేన నేత కలప రవి, మోహన్ కృష్ణ, గజేంద్ర, కిషోర్, మహేష్, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగితే ఎగిరేది వైసీపీ జెండానే :ముద్దిరాళ్ళ మల్లికార్జున

విశాలాంధ్ర -పీలేరు: ప్రజాస్వామ్య బద్ధంగా ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎగిరేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండానే అని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ల మల్లిఖార్జునఅన్నారు. అధికార పార్టీ వారు అధికార బలంతో భయభ్రాంతులకు గురి చేయాలని, ప్రలోభాలకు లొంగ తీసుకోవాలని కుట్రలు, కుయుక్తులు పన్నినా, ప్రలోభ పెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసినా, ధైర్యంగా ఎన్నికలలో పాల్గొని నిజాయితీగా ఓట్లువేశారన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, కాకి లెక్కలతో, కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోతుందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీలతో స్థానిక సమస్థాగత ఎన్నికలను కైవసం చేసుకుంటుందన్నారు.

వైసిపి అనుబంధ కమిటీ సమావేశం

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణంలో గురువారం వైసిపి అనుబంధ కమిటీ సమావేశం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామ వార్డ్ కమిటీల బలోపేతంపై చర్చించారు. పట్టణ పరిధిలో ఉన్న పలు వార్డులలో మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డిఅధ్యక్షతన సీనియర్ నాయకులతో కలిసి వార్డ్ కమిటీల నియామక ప్రక్రియ చేపట్టినట్లు వైసిపి నాయకులు తెలిపారు.

శ్రీ సాయిబాబా రజక సేవ సంఘంఅభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

విశాలాంధ్ర-పీలేరు: శ్రీ సాయి బాబా రజక సేవా సంఘం పీలేరు స్థానిక తిరుపతి రోడ్డు నందు సమావేశం నిర్వహించారని రజక సంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి మల్లెల నాగరాజులు తెలిపారు. ఉపాధ్యక్షుడు జీవ వెంకటరమణ కార్యదర్శి జి రాఘవయ్య కే సోమశేఖర్లు, ట్రెజరర్ సి రెడ్డప్ప సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రసాద్ ఎం విశ్వనాథ్ కే హరిబాబు కేమలత డైరెక్టర్లు ఏ నారాయణమ్మ ఎం మల్లికార్జున జి నాగన్న, సభ్యులు ఏ రత్నయ్య కే గోపాల్ ఏ రెడ్డప్ప కే వెంకటరమణ కే రామకృష్ణ ఎన్ సావిత్రమ్మ ఎస్ మల్లికార్జున శ్రీ వెంకటరమణ జి రామానుజులు ఆర్ రెడ్డి ప్రసాద్ ఏ శివకుమార్ ఏ శ్రీనివాసులు ఏం విశ్వనాథ్ ఎం శంకర జి అయ్యప్ప సుధాకర్ ఎం శ్రీకాంత్ కే రమణ ఎం వెంకటరమణ బాలాజీ పెయింట్ షాప్ వెంకటరమణ సభ్యులందరూ కూడా పాల్గొనడం జరిగినదని తెలిపారు.

పీలేరులో గుండె పోటుతో హోంగార్డుమృతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో గుండె పోటుతో హోంగార్డు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పీలేరు మండలం పీలేరు పట్టణం సదుం రోడ్డు కొత్తపేటలో నివాసంలో ఉంటున్న వేణు, కెవిపల్లి పోలీస్ స్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఉదయం 10 గంటలకు తన విధుల నిమిత్తం వెళ్ళేందుకు సిద్ధమవుతుండగా తన నివాసంలో అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు హుటాహుటిన పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిశీలించిన వైద్యులు అప్పటికే తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఎమ్మెల్యే పిఎ సత్య, టీడీపీ నాయకులు లక్ష్మీకర తదితరులు వేణు పార్థీవ దేహాన్ని సందర్శించి తమ సంతాపం ప్రకటించారు.

నాపై టిడిపి కార్యకర్త దాడి చేశారు సార్...

ఎంపీ అవినాష్‌రెడ్డికి బాధితుడి మొర

విశాలాంధ్ర-పులివెందుల: తనపై టిడిపి కార్యకర్త దాడి చేశారని మున్సిపల్ పరిధిలోని పెద్దరంగాపురానికి చెందిన రఫీ అను బాధితుడు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మొరపెట్టుకున్నాడు. ఈ విషయం గురువారం బాధితుడు మిత్రుల కలిసి అవినాష్‌రెడ్డికి వివరించారు. మూడు రోజుల క్రితం దాడి చేసినట్లు వివరించారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి తొందర పడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి జగనన్న చెప్పిన మాట ప్రకారం మనం నడుచుకుందామన్నారు. కర్మ ఫలాలు ఎవరిని వదిలిపెట్టమన్నారు. అవినాష్‌రెడ్డిని కలిసిన వారిలో కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి, ఫకురుద్దీన్ తదితరులు ఉన్నారు.

పంచాయతీలను ప్రగతి పథంలో నడిపిద్దాం..

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట : గ్రామ సభలతో గ్రామ పంచాయతీలలో సమగ్రాభివృద్ధి సాధ్యమని,గత వైకాపా ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 80 శాతం భూ సమస్యలే ఉన్నాయని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం వరదయ్య గారి పల్లె గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన గ్రామసభలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన గ్రామసభకు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా హాజరై వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, కావున కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.అదేవిధంగా గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని, గ్రామ పంచాయతీ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని చమర్తి తెలియజేశారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ప్రజా సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివృద్ధికి పాటు పడుతున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పీర్ మున్నీ, సర్పంచ్ శ్రీహరి నాయుడు, ఎంపీటీసీ నాగార్జున నాయుడు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే మహిళలకు ఆర్థిక స్వాలంబన

విశాలాంధ్ర-వాల్మీకిపురం : మహిళా సంఘాల్లోని సభ్యులు సైతం ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలని డీఆర్డీఏ పీడీ నాగేశ్వరావు పిలుపు నిచ్చారు. మండలంలోనిచింతపర్తి, అయ్యవారిపల్లెల గ్రామాల్లో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు, సీడ్ బ్యాంకు, ఐఎఫ్ఎస్ మోడల్, బయో రిసోర్స్ సెంటర్ను గురువారం పీడీ క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రకృతి రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ భూమి బాగుండాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు ప్రకృతి ఎప్పీతో ద్వారా మార్కెటింగ్ కూడా సదుపాయాలు కలిపించడం జరుగుతుందన్నారు ఎన్జీవో, ఎఫ్పీవోల ద్వారా ప్రకృతి వ్యవసాయంలో రైతులకు ముందుకెళ్లాలని సూచించారు. మహిళా సంఘాల్లోని సభ్యులు సైతం ప్రకృతి వ్యవసాయం సాగు వైపు మొగ్గు చూపాలని తద్వారా మహిళల్లో ఆర్థికస్వాలంభన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ, తెలుగు లైప్లీ హుడ్ డీపీఎం గంగార్జున, వాసన్ సిబ్బంది ప్రకాషావు, సుధాకర్, ఉతప్ప, ఏపీఎం నారోత్తమరెడ్డి, మాస్టర్ ట్రైనర్ సుబ్బరామయ్య, వెలుగు సీసీ మహేశ్వరి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నేడు వర్తమాన రాజకీయాలు-కమ్యూనిస్టుల పాత్ర అంశంపై సదస్సు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్‌లో "వర్తమాన రాజకీయాలు-కమ్యూనిస్టుల పాత్ర" అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. దేశంలోని కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు కలిసి సంఘాలను ఏర్పాటు చేసి వారి సమస్యల కోసం పోరాట పటిమను కనబరిచిందన్నారు. ప్రస్తుతం పాల కులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ విధానాలపై యువతకు ఉపాధి, కుల మార్పిడి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, ప్రొఫెసర్ సి.ఖాసిం, హరినాథ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు, సమితి సభ్యులు హరి, ఏఐఎస్ఎఫ్ నాయకులు బత్తల పీటర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజలో భూపేష్..

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : మండల పరిధి లోని కలమల్ల గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జి సి.భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని భూపేష్ అన్నారు. ప్రజలకు శ్రీ అయ్యప్ప స్వామి కృప తప్పక లభిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భూపేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అన్నమయ్య జిల్లాను యధాతధంగా కొనసాగించాలి : గడికోట శ్రీ కాంత్ రెడ్డి లేఖ

విశాలాంధ్ర-రాయచోటి:అన్న మయ్య జిల్లా విభజనపై పునరాలోచించి యథాతథంగా కొనసాగించాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాను యథాతథంగా కొనసాగించాలని కోరుతూ ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖ ప్రతిని ఆయన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి అందచేశారు. అనంతరం విలేకరులతో సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ఎన్నికల హామీ మేరకు ఒక పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా 2022 ఏప్రిల్ 4న అధికారికంగా ఏర్పడిందన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా, పాత చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల నుండి ఈ కొత్త జిల్లాను ప్రకటించిందన్నారు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించడానికి ఆ ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని, అప్పటి ముఖ్య కార్యదర్శి నీలం సాహ్ని, అప్పటి డీజీపీ గౌతమ్ సవాంగ్, కృష్ణబాబు, విజయ్‌కుమార్ తదితరులు కమిటీలకు అధ్యక్షత వహించి 13 కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడానికి పరిశీలన చర్యలు చేపట్టి జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగానే అభివృద్ధి చెందవలసిన ప్రాంతమైన రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయడం ఎంతో సంతోషాన్ని, మనో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు కొత్త జిల్లాల ఏర్పాటుకు గెజిట్ ఇచ్చారన్నారు. ఇందులో 60 శాతం భూభాగాన్ని ఇంకో జిల్లాకు ఇచ్చి కేవలం 40 శాతం భూభాగం ఉండేలా చేసి, రాష్ట్రంలోనే అతి చిన్న జిల్లాగా చేసి, జిల్లా కేంద్రాన్ని ఒక కార్నర్ గా చేశారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించబడిన తరువాత కొంత అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రజల్లో కూడా భవిష్యత్తులో అభివృద్ధి జరుగుతుందనే ఆశ ఏర్పడిందన్నారు. ఇలాంటి సమయంలో జిల్లాను విభజించే ప్రతిపాదన రావడం రాయచోటి ప్రాంత ప్రజలకు భారీ షాక్‌లాంటిదన్నారు. గత జగన్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభింప చేశామన్నారు. అన్నమయ్య జిల్లాను విభజించకుండా యథాతథంగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, పట్టణ కన్వీనర్ నవాజ్, గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఐ కొండారెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని లక్కి రెడ్డి పల్లి సీఐ టీవీ కొండారెడ్డి సూచించారు. గురువారం మండలంలోని తూముకుంట గ్రామ సచివాలయం ఆవరణలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, మహిళలపై దాడులు, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సైబర్ మోసాల పెరుగుదల దృష్ట్యా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలివీడు ఎస్సై రామకృష్ణ, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, యువకులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన..

అక్రమాల్లో ఏ1 కథనానికి స్పందన..

అక్రమాల్లో ఏ1

విశాలాంధ్ర-కడప:కడప రిమ్స్ వైద్య కళాశాలలో ఎస్టాబ్లిష్మెంట్ విభాగంలోని ఏ1 సెక్షన్‌లో జరుగుతున్న అక్రమాలపై ఈనెల 5వ తేదీన విశాలాంధ్ర దిన పత్రికలో అక్రమాల్లో ఏ1 కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి అధికారులు స్పందించారు.వైద్య కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున విచారణ అధికారులుగా నియమించి విచారించాలని ఆదేశించింది. విచారణ అధికారులైనటువంటి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్యాణి, మెడికల్ ఆఫీసర్ గురవయ్య, డిప్యూటీ డైరెక్టర్ శేఖర్,ఏఓ భాస్కర్ ప్రసాద్ విచారణ చేపట్టారు. కాగా ఈ కథనంపై ఆశాఖలో సంచలనంగా మారింది. అధికారులు చేపట్టే చర్యలపై ఉద్యోగుల్లో ఆశక్తి నెల కొంది.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన ఛైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం లోని రాఘవ రాజు పురంకు చెందిన గిద్ద లూరు జాహ్నవి నిరుపేద విద్యార్థికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున గురువారం అ సంస్థ ఛైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ 5000 వేల రూపాయలు చెక్ అందజేశారు.జాహ్నవి ఇంటర్ మీడియట్ సిఇసి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుచున్నది.ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ సి నాగేంద్ర, డైరెక్టర్ ఎ శ్రీనివాసులు, సభ్యులు దొంతిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జాహ్నవి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైన్ మేనేజర్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి :ఏఐజిసి గుంతకల్ డివిజనల్ సెక్రటరీ పీకే సింగ్

విశాలాంధ్ర - నందలూరు: రైల్వేలో ట్రైన్ మేనేజర్ క్యాడర్ లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఏఐజిసి గుంతకల్ డివిజనల్ సెక్రటరీ పీకేసింగ్ డిమాండ్ చేశారు. గురువారం నందలూరు రైల్వే కేంద్రంలో ఏఐజిసి స్థానిక బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోనల్ సెక్రెటరీ రత్నెస్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీకే సింగ్ మాట్లాడుతూ 8వ పే కమిషన్ లో ట్రైన్ మేనేజర్లకు న్యాయమైన ప్రయోజనాలు కల్పించాలని అన్నారు. గూడ్స్ బ్రేక్ వ్యాన్లు కోచింగ్ బ్రేక్ వ్యాన్లను మెరుగుపరచాలని అన్నారు. ఎం ఎ సి పి లను వెంటనే మంజూరు చేయాలన్నారు. సేఫ్టీ కార్యకలాపాలు, వెల్ఫేర్ ఇష్యూస్ కు పరిష్కారం చూపాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బ్రాంచ్ సెక్రటరీగా దామోదర్ రావు, ప్రెసిడెంట్ నితిన్ యాదవ్, కోశాధికారిగా నరేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం రన్నింగ్ రూమ్ వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్వైజర్ థామస్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ సతీష్, జాయింట్ డివిజనల్ సెక్రటరీ బి. శివకుమార్ రాజు, ట్రైన్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి బూత్ కమిటీలే మూల స్తంభాలు :రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య

విశాలాంధ్ర - వేముల : తెలుగుదేశం పార్టీకి బూతు లెవెల్ కమిటీలే మూల స్తంభాలని దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య అన్నారు. పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్యను మండలంలోని పలు బూత్‌ల పరిశీలకుడుగా నియమించడంతో ఆయన గురువారం మండలంలోని పెద్దజటూరు,చింతల జూటూరు లతోపాటు పలు గ్రామాలలో బూత్ ఇన్చార్జిలను కలిసి ఆయా గ్రామాల పార్టీ స్థితిగతులపై చర్చించారు. బూత్ కమిటీ ఇన్చార్జిల సూచనలు ఇక్కడ పరిస్థితులను పార్టీకి నివేదిక రూపంలో అందిస్తామని బూత్ లెవెల్ కమిటీ నిర్ణయాలు సూచనలను పార్టీ పరిశీలిస్తుందని సుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, తూగుట్ల రాఘవ రెడ్డి పసుపులేటి మనోజ్ కుమార్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

జల వనరులను రైతులు సమర్థవంతంగా వినియోగించుకోవాలి :వాటర్షెడ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని డ్వాక్రా ఆఫీసు నందు భారత ప్రభుత్వ భూసంపత్తుల శాఖ, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పకృతి సంరక్షణ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అటాహసం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక రెడ్డి మాట్లాడుతూ వాటర్షెడ్ డెవలప్మెంట్ కాంపొనెంట్ డబ్ల్యూ డి సి పి ఎం కె ఎస్ వై 2.0 లో భాగంగా ప్రారంభించబడిందని, దేశంలోనే గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత మట్టిపడు, వర్ష నిర్భరవ్యవసాయం వంటి సమస్యలకు స్థిరమైన పరిష్కారాలను అందించడమే ముఖ్య ధ్యేయమని అన్నారు. అలాగే వాటర్ షెడ్ అంటే సహజంగా వర్షపు నీరు చేరే ప్రాంతమని అలాంటి ప్రాంతాలలో నీటిని నిలువ చేసుకొని నేలను కాపాడుకుని వనరులను సమర్థంగా వినియోగించడం అని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నీటి నిల్వ నిర్మాణాలను మెరుగుపరిచేందుకు వాటర్షెడ్ జాతీయ మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్షెడ్ చైర్మన్, వాటర్ షెడ్ మెంబర్స్, రైతులు డబ్ల్యూ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఐ కొండారెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లి సీఐ టీవీ కొండారెడ్డి సూచించారు. గురువారం మండలంలోని తూముకుంట గ్రామ సచివాలయం ఆవరణలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, మహిళలపై దాడులు, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సైబర్ మోసాల పెరుగుదల దృష్ట్యా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో గాలివీడు ఎస్సై రామకృష్ణ, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, యువకులు, మహిళలు పాల్గొన్నారు.